www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 01 | డిసెంబర్ | 2025 పేజీలు : 7

## రాఘవాపురంపై మరోసారి సిపిఐ జెండా


-రెండవసారి ఏకగ్రీవంగా సిపిఐ కైవసం
-జిల్లాలో బోణీ కొట్టిన సిపిఐ




ప్రజాపక్షం/ ఖమ్మం : రాఘవాపురం గ్రామ పంచాయతీపై మరోసారి సిపిఐ జెండా రెపరెపలాడింది. వరుసగా రెండోసారి కూడా రాఘవాపురం గ్రామ పంచాయతీని సిపిఐ ఏకగ్రీవంగా గెలుచుకుంది. గతంలో ఇదే గ్రామ పంచాయతీ జనరల్ కాగా సిపిఐ అభ్యర్థి కొండపర్తి గోవిందరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ దఫా ఎస్సి మహిళకు రిజర్వు కాగా సిపిఐకి చెందిన కాంపల్లి కోటమ్మ ఒక్కరే సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడంతో ఏకగ్రీవమైంది. చింతకాని మండలంలోని రాఘవాపురం గ్రామ పంచాయతీ ఒకప్పుడు కోదుమూరు

మిగతా 2లో..

# భలేగా గుర్తుకు వస్తాయి..!




-సేవలు ఎకరువు పెడుతున్న అభ్యర్థులు
-గత తప్పిదాలను ఎత్తి చూపుతున్న ఓటర్లు
-పలకరింపులు, హామీలు, బుజ్జగింపులతో సాగుతున్న పల్లె ప్రచారం

ప్రజాపక్షం/ ఖమ్మం : ఎన్నికల సందడి మొదలైంది. బరిలో నిలిచిన, నిలవాలనుకున్న అభ్యర్థులు ఓటర్లను కలిసి తమకు సానుకూలంగా తిప్పుకునే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఎన్నికల వేళ గతాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ బరిలో ఉన్న వారు సేవలను ఎకరువు పెడుతుండగా ఓటర్లు గత తప్పిదాలపై నిలదీస్తున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి తొలి దశకు నామినేషన్ ప్రక్రియ పూర్తి కాగా మలి దశకు ఆదివారం నుంచి నామినేషన్ ప్రక్రియ మొదలైంది. వార్డు సభ్యులు, సర్పంచ్ అభ్యర్థులు ఓటర్లను కలుస్తూ ఓటేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. అమావాస్య నాడు అట్లు ఇచ్చాను, పౌర్ణమి నాడు పునుగులు ఇచ్చాను అన్న చందంగా గతంలో చేసిన సేవలను గుర్తుకు తెస్తున్నారు. ఎప్పటి విషయాలనో గుర్తుకు తెచ్చుకుని మరి ఓటర్ల ముందు వల్లేవేస్తున్నారు. ఏఏ సందర్భాల్లో ఏవిధంగా సహాయ పడ్డది సోదాహరణంగా వివరిస్తున్నారు. ఎన్నికల్లో గెలిపిస్తే భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలపైన భరోసా ఇస్తున్నారు. తమకు సానుకూలంగా ఉండే కుటుంబాలకు చేసే మేలు గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. చిన్న చిన్న గ్రామ పంచాయతీల్లో సైతం పెద్ద పెద్ద హామీలు ఇచ్చే పనిలో అభ్యర్థులు ఉన్నారు. ఇదే సమయమని ఓటర్లు కూడా అభ్యర్థులను నిలదీసే పనిలో ఉన్నారు. ఓటు అడగడానికి ఇంటి ముందుకు వచ్చిన వారిని నిలదీసే పనిలో కొందరు ఓటర్లు ఉన్నారు. ఏఏ సందర్భాల్లో ఆయా పార్టీలు లేదా వ్యక్తులు తమ పట్ల వివక్ష ప్రదర్శించిందన్న విషయాలను అభ్యర్థుల దృష్టికి తీసుకు వస్తున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సైతం విస్మరించిన వారిని గట్టిగానే నిలదీస్తున్నారు. మొత్తంగా మొదట్లోనే సర్పంచ్ ఎన్నికల్లో ప్రచార పదనిసలు చోటు

మిగతా 2లో..

## తొలి దశకు భారీగా నామినేషన్లు




-పూర్తయిన పరిశీలన
-నేడు అభ్యంతరాలు.. మూడు వరకు ఉపసంహరణకు అవకాశం
-రెండవ దశకు నామినేషన్లు ప్రారంభం

ప్రజాపక్షం/ ఖమ్మం : తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి చివరి రోజు అర్ధరాత్రి వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. ఎక్కువ చోట్ల అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా నామినేషన్లను స్వీకరించారు. నవంబర్ 28 అష్టమి కావడం 29న మధ్యాహ్నం మూడు గంటల తర్వాత మంచి ఘడియలు ఉండడంతో అభ్యర్థులు మధ్యాహ్నం మూడు గంటల తర్వాతే పెద్ద సంఖ్యలో నామినేషన్ల స్వీకరణ కార్యాలయానికి చేరుకున్నారు. క్యూలో నిలబడి అర్ధరాత్రి దాటిన తర్వాత కొందరు నామినేషన్లను దాఖలు చేశారు. మొత్తం 1142 నామినేషన్లు సర్పంచ్ స్థానాలకు దాఖలు

మిగతా 2లో..

## అర్బన్ పార్క్‌లో ఆగని మూగ జీవాల మరణాలు




2 లో

-వేటతో కొన్ని..
సరైన రక్షణ లేక మరికొన్ని...
-రూ.కోట్ల ఖర్చు ఏమైనట్లు..?
-మూగ జీవాలను రక్షించలేని అటవీశాఖ ఎందుకు..?
-అటవీ శాఖాధికారులపై జంతు, ప్రకృతి ప్రేమికుల ఆగ్రహం

## ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభ ఏర్పాట్లు చేయాలి



- సిఎం వస్తున్నందున అంతా బాధ్యతగా ఉండాలి
- రహదారులు, నీటి పారుదల, విద్యుత్ రంగాల అభివృద్ధి
- గోదావరి జలాలు ప్రతీ ఎకరాకు అందేలా కృషి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంగళవారం విచ్చేస్తున్నందున అందుకు తగినట్లుగా ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు యూనివర్సి ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ పరిశీలనలో ఆయనతో పాటు కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ, పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్ రాజ్, ఐటిడిఏ పిఓ రాహుల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల ముందుగా శిలాఫలకం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం యూనివర్సిటీ ప్రాంగణాన్ని పర్యవేక్షించి జరుగుతున్న పనుల పురోగతిని వివరంగా తెలుసుకున్నారు. సభ స్థలాన్ని సందర్శించిన మంత్రి ఏర్పాట్లపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకుని సూచనలు చేశారు. అనంతరం ఆడిటోరియంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని సమీక్షించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భూగోళ శాస్త్రాలు, సహజ వనరులు, ఖనిజ పరిశోధనలకు ప్రధాన కేంద్రంగా నిలిచే విధంగా దేశంలోనే ప్రత్యేకత గల ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని తెలిపారు. గతంలో సింగరేణి నిర్వహించిన స్కూల్ ఆఫ్ మైన్స్ అను భవాన్ని గుర్తుచేస్తూ జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ స్థాపనకు చేసిన కృషి గురించి వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేని నేపథ్యంలో ప్రత్యేక యూనివర్సిటీ

మిగతా 2లో..

# భలేగా గుర్తుకు వస్తాయి..!

**(మొదటిపేజీ తరువాయి)**

చేసుకుంటున్నాయి. తొలి దశకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో పాటు నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ఆదివారంతో పూర్తయింది. ఇప్పుడు ఇక ఇచ్చి పుచ్చుకునే వ్యవహారం ప్రారంభ మైంది. నీకు నాకు అన్న ధోరణిలో రాజకీయ పార్టీల మధ్య ఒప్పందాలు కుదురుతున్నాయి. ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలకు సంబంధించి ఒడంబడికలు చేసుకుంటున్నారు. ఇప్పటికే జిల్లాలో ఐదు గ్రామ పంచాయతీలు రాజకీయ పార్టీల మధ్య ఒప్పందాలతో ఏకగ్రీవమయ్యాయి. నామినేషన్ల ఉప సంహరణ పూర్తయ్యే నాటికి మరి కొన్ని గ్రామ పంచాయతీలు కూడా ఏకగ్రీవ మయ్యే అవకాశం ఉందని తెలుస్తుంది. చింతకాని మండలం రాఘవా పురం గ్రామ పంచాయతీని సిపిఐ కైవసం చేసుకుంది. సిపిఐకి చెందిన కాంపల్లి కోటమ్మ ఒక్కరే సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడంతో ఎన్నిక ఏకగ్రీవ మైంది. ఇక్కడ ఒక వార్డు మినహా మిగిలిన వార్డులు కూడా ఏకగ్రీవమయ్యాయి. 2019 లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సైతం సిపిఐకి చెందిన రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిం దరావు ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఇదే మండలంలోని రేపల్లేవాడ గ్రామ పంచాయతీ బోనకల్ మండలంలోని కలకోట, మధిర మండలంలోని సిద్ధినేని గూడెం, వైరా మండలంలోని పుణ్యపురం, రఘు నాథపాలెం మండలంలోని మంగ్యాతండా ఏకగ్రీవమయ్యాయి. పరిశీలన ప్రక్రియ తర్వాత ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామ పంచాయతీ సైతం ఏకగ్రీవమైంది.

**ఖర్చు పెట్టాల్సిందే...**

ఎన్నికలంటేనే ఇప్పుడు ఖర్చుతో కూడుకున్న ప్రక్రియగా మారిపో యింది. అది ఎంఎల్ఎ అయినా, గ్రామ పంచాయతీ అయినా ఓటర్లను ప్రసన్నం చేసుకోవడమంటే డబ్బులు పంపిణీ చేయడమేనన్న భావన ఏర్పడింది. మైనర్ పంచాయతీల దగ్గర నుంచి మేజర్ పంచాయతీల వరకు డబ్బును ధారాళంగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఐదారు వందల ఓట్లు ఉన్న గ్రామ పంచాయతీల్లో సైతం లక్షల్లో ఖర్చు చేసేందుకు అభ్య ర్థులు సిద్ధమవుతున్నారు. రాజకీయ పార్టీలు సైతం అర్థబలం, అంగ బలం కలిగిన అభ్యర్థులనే రంగంలోకి దింపుతున్నాయి. కొన్ని రాజ కీయ పార్టీలు మద్దతుదారులు ఎంత ఖర్చు చేయగలవో అంత మొత్తం తమ ముందు జమ చేయాలంటూ షరతు విధిస్తున్నాయి. మొత్తంగా గ్రామ పంచాయతీల్లో రాజకీయ ప్రభావం కంటే స్థానికత దానితో పాటు ఖర్చు చేయగలిగిన స్థోమతే ప్రధాన అంశాలుగా మారాయి. నిజాయితీపరుడు, సేవాభావం కలిగిన వారు డబ్బు లేకపోతే బరిలో నిలిచే పరిస్థితి లేదు. వేలం పాటల్లో దక్కించుకునేందుకు సైతం పోటీ పడుతుండటం గమనార్హం.

# ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభ ఏర్పాట్లు చేయాలి

**(మొదటిపేజీ తరువాయి)**



అవసరాన్ని సిఎం రేవంత్ రెడ్డి గుర్తించి వెంటనే ఆమోదం తెలపడంతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దు కుందని చెప్పారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచ నలతో రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వ నిపుణులతో ఆరు నెలలపాటు పరిశీలించి, సాధ్యతా నివేదిక ఆధారంగా అసెంబ్లీలో ప్రకటించిదని మంత్రి వివరిం చారు. ఖనిజ సంపదలకు పుట్టినిల్లుగా పేరుగాంచిన కొత్తగూడెం జిల్లా అరుదైన ఖనిజ సంపద లభ్యమయ్యే ప్రాంతంగా ఉండటంతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు అత్యుత్తమ ప్రదేశంగా ఉందని మంత్రి తెలిపారు. దేశ ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకుడైన మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ సేవలను గుర్తిస్తూ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, మంత్రి వర్గం, అసెంబ్లీ దీనిని ఆమోదించాయని వివరించారు. జాతీయ రహదారి పక్కనే అభివృద్ధి చెందుతున్న ఈ యూనివర్సిటీ భవిష్యత్‌లో ప్రపంచ స్థాయి పరిశోధన సంస్థగా నిలువనున్నందని అన్నారు. పాల్వంచలో గడువు పూర్తయిన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను తొలగించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పర్యావరణ హిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణానికి సిఎం ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ఖమ్మం కేంద్రంగా సూర్యపేటరాజమహేంద్రవరంనాగపూర్అమరావతి రహదారులు పూర్తి కానున్నాయని, ఖమ్మంభద్రాద్రి జిల్లా అభివృద్ధి కోసం రింగరోడ్ కూడా ఆమోదించబడ్డాయని వివరించారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధిలో భాగంగా రహదారులు, నీటి పారుదల విద్యుత్ రంగాలలో అనేక కార్య క్రమాలు చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ పాల్వంచ పునర్జీవ నంలో భాగంగా విద్యుత్ ఉప కేంద్రాల మంజూరు ప్రజల్లో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో సింగరేణి సహ కారంతో నూతన బస్టాండ్ నిర్మించేందుకు, పాల్వంచ జెన్‌కో సహకా రంతో ఆధునిక బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియో జకవర్గ అభివృద్ధిని ప్రతిబింబించేలా అన్ని సౌకర్యాలతో బస్టాండ్ నిర్మా ణానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యుత్ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని కొత్తగూడెం జిల్లాలో ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీ స్థాపన గర్వకారణమని ఆయన తెలిపారు. డిసెంబర్ 2న ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరిగే ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ జితేష్ వి పాటిల్ అన్నిశాఖల వారీగా చేపడుతున్న పనుల పురోగ తిని బాధ్యతలు అప్పగింపును మంత్రికి వివరించారు. అనంతం ఎస్‌పి రోహిత్ రాజ్ చేపడుతున్న భద్రతా చర్యలు, ఏర్పాట్లను వివరించారు. శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లపై మంత్రి వ్యక్తిగతంగా అడిగి తెలుసుకుని పర్యటన విజయవంతానికి అంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, కొత్తగూడెం ఆర్‌డిఓ మధు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ పార్కులో ఆగని మూగ జీవాల మరణాలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మూగజీవాలను రక్షించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన అర్బన్ పార్కులో మరణాలు ఆగటం లేదు. అర్బన్ పార్కులో ఆగని మరణాలతో జంతు, ప్రకృతి ప్రేమికులు కన్నీరు పెడుతున్నారు. ఓ పక్క పట్టణం నడిబొడ్డులో ఉన్న అర్బన్ పార్క్ లో వేట తో కొన్ని మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయనే సంఘటనలు ప్రజలను, జంతు ప్రేమికులను కలవర పెడుతుండగా. సరైన రక్షణ చర్యలు చేపట్టకపోవడం కూడా ముచ్చట గొలుపే ఆ చుక్కల దుప్పులు, జింకలు మరణానికి కారణమవుతున్నాయి.

**కోట్ల ఖర్చు ఏమైనట్లు...**

మూగజీవాల రక్షణ కోసం సుమారు రూ.3 కోట్ల ఖర్చు చేసిన అటవీ శాఖ అధికారులు. మరి ఆ మూగజీవాల కు రక్షణ లేకుండా చేయటం ఏమిటని జంతు ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోట్లకు కోట్లు నిధులతో అర్బన్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులలో అంతా డొల్లతనమే కనిపిస్తుంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, గుత్తే దారు ఇష్టారాజ్యంతో నాసిరకంగా పనులు జరగటం, జరిగిన పనులలో సైతం సందు, గొందులు ఉండటం పలు అనుమానాలకు తావిస్తున్నా యని జంతు ప్రేమికులు ఆరోపిస్తున్నారు.

**మూగజీవాలను రక్షించలేని కొందరు అధికారులు...**

మూగజీవాల రక్షణ కోసం సుమారు 350 ఎకరాలలో తయారైన అర్బన్ పార్కులో చివరికి ఆ మూగజీవాలను రక్షించలేని స్థితిలో అటవీ శాఖలోని కొందరు అధికారులు ఉన్నారని, కంచె చేను మేస్తుంది అనే సామెతను అటవీ శాఖలోని కొందరు ప్రోత్సహంతోనే అక్రమ వేటలు కొనసాగుతుండగా, పార్కులో జరుగుతున్న కొన్ని అలజడులు సైతం మూగజీవాలను కలవర పెడు తుండడంతో ఆ కలవర పాటుల నుండి ప్రాణాలు రక్షించుకోవడం కోసం మూగ జీవాలు సరైన రక్షణ లేని ఫెన్సింగ్ ను, గోడలను దూకుతూ వాటి ప్రాణా లను అవి తీసుకుంటున్నాయి. కళ్ళు ముందు కనిపి స్తున్న మూగజీవాలను కాపాడలేని అటవీశాఖలోని కొందరు అధికా రులు అడవులలో ఏం చేస్తుంటారని ప్రకృతి, జంతు ప్రేమికులు ఆరోపి స్తున్నారు. ప్రజలు సైతం ఆ శాఖలోని కొందరి అధికారులు తీరుపై మండిపడుతున్నారు. పోడు భూములలో వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులను వేధించడం తప్ప మూగజీవాల రక్షణ ఆ శాఖలోని కొందరు అధికారులకు పట్టదం లేదని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సుమారు 200 వరకు ఉన్న దుప్పులు, జింకలు నేడు వేళ్ళపై లెక్కించేలా ఉన్నాయని. ప్రతి సంవ త్సరం పెరగాల్సిన వాటి సంఖ్య తగ్గుతూ రావడం వెనక ఎవరి హస్తం ఉందని, ఎవరి స్వలాభం కోసం అర్బన్ పార్క్ నిర్మాణం జరిగిందని. ఎవరి జేబులు నింపడం కోసం కోట్లకు, కోట్లు అభివృద్ధి పనులు జరుగు తున్నాయని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. సత్తు పల్లిలోని అర్బన్ పార్క్ లో ఆగని మరణాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ నిష్పక్షపాతంగా జరిపి మూగజీవాల మరణాలకు కారణమవు తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అర్బన్ పార్క్ లోని మూగ జీవాల సంఖ్యను పెంచటంతో పాటు, కొన్ని నెలల పాటు పార్క్ లోకి ప్రజల సంచారాన్ని నిలిపివేయాలని జంతు, ప్రకృతి, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

## నేడు, రేపు డిప్యూటీ సిఎం భట్టి పర్యటన

**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సోమ, మంగళవారాల్లో జిల్లాలో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు హైదరాబాద్‌లోని ప్రజా భవన్ నుంచి బయలుదేరి ఖమ్మం చేరుకుంటారు. ఖమ్మంలో అధికారులు, అనాధికారులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 2.30 గంటలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా నూతి సత్యనా రాయణ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4.30 గంటలకు ఖమ్మం నుంచి మధిర చేరుకుని పార్టీ కార్యకర్తలతో సమావేశమవుతారు. మంగళవారం మధి రలో మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.30 కు కొత్తగూడెం చేరుకుని ఎర్త్ యూనివర్సిటీ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి పాల్గొంటారు. సాయంత్రం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌కు చేరుకుంటారు.

## రాఘవాపురంపై మరోసారి సిపిఐ జెండా

**(మొదటిపేజీ తరువాయి)**

గ్రామ పంచాయతీలో అంతర్భాగంగా ఉండేది. 2019లో ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పా టైంది. తొలిసారి జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అన్ని వార్డులు కూడా ఏకగ్రీవమయ్యాయి. ఐదేండ్ల సుపరిపాలన తర్వాత మరో సారి సిపిఐ అభ్యర్థికే ఇక్కడి ప్రజలు అవకాశమిచ్చారు. సిపిఐ అభ్యర్థిని రెండవసారి కూడా ఏక గ్రీవంగా గెలిపించిన రాఘవాపురం గ్రామస్తులకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రత్యేక కృ తజ్ఞతలు తెలియజేసింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ స మితి సభ్యులు బాగం హేమంతరావు,జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా గెలిచిన కాంపల్లి కోటమ్మను అభినందించడంతో పాటు రాఘవాపురం గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఖమ్మం జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాఘవాపురంను ఏకగ్రీవంగా గెలుచుకుని సిపిఐ బోణీ కొట్టింది.

## తొలి దశకు భారీగా నామినేషన్లు

**(మొదటిపేజీ తరువాయి)**

కాగా చివరి రోజున 884 నామినేషన్లు దాఖలు కావడం గమనార్హం. కొణిజర్ల మండలంలో 27 గ్రామ పంచాయతీలకు 194, రఘునాథపాలెంలో 37 గ్రామ పంచాయతీలకు 254, వైరాలో 22 గ్రామ పంచాయతీలకు 133, బోనకల్‌లో 22 గ్రామ పంచాయతీలకు 108, చింతకానిలో 26 గ్రామ పంచాయతీలకు 161, మధిరలో 27 గ్రామ పంచాయతీలకు 146, ఎర్రుపాలెంలో 31 గ్రామ పంచాయతీలకు 146 నామినేషన్లు దాఖలయ్యాయి. వార్డు సభ్యులకు సంబంధించి మొత్తం 1740 వార్డులకు గాను 4054 నామినేషన్లు దాఖలయ్యాయి. చివరి రోజున 3665 నామినేషన్లు వార్డులకు దాఖలు కావడం గమనార్హం. ఈ దఫా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో స్పష్టమైన మార్పు కనిపించింది. అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలోనే క్షుణ్ణంగా పరిశీలించి నామినేషన్ల పత్రాలను తీసుకోవడంతో పాటు చిన్న చిన్న పొరపాట్లు ఉంటే సరిచేసే అవకాశాన్ని కల్పించడంతో ఒకటి అర తప్ప మొత్తం నామినేషన్లు సక్రమంగానే ఉన్నాయి. సోమవారం నాడు నామినేషన్లపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. డిసెంబర్ మూడవ తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకు అభ్యర్థుల ఉపసంహరణకు అవకాశం ఉంది. తదనంతరం బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులను కేటాయిస్తారు. సర్పంచ్‌కు 30 గుర్తులు, వార్డుకు 20 గుర్తులను ఎన్నికల సంఘం కేటాయించింది.

**రెండవ దశకు నామినేషన్లు ప్రారంభం..**

రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. డిసెంబర్ రెండు వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. రెండవ దశలో ఖమ్మంజిల్లాలో కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాలకు సంబంధించి 183 గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికలు జరగనున్నాయి. 183 గ్రామ పంచాయతీల్లో తొలి రోజు సర్పంచ్ స్థానాలకు 45, 1686 వార్డు స్థానాలకు 36 నామినేషన్లు దాఖలయ్యాయి.

## తల్లాడ సర్పంచ్ బరిలో టిడిపి అభ్యర్థి రామయ్య



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ పట్టణానికి కొమ్మినేని రామయ్య తెలుగు దేశం పార్టీ తరుపున సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నారు. ఆది వారం జరిగిన తెలుగుదేశం పార్టీ సమావేశంలో తల్లాడ మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన సమా వేశంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కేతినేని హరీష్ ఆధ్వర్యంలో ఆదివారం తెదేపా మండల కమిటీ నిర్ణయించడం జరిగింది. తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రతి వార్డులో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఇన్ చార్జి తెలుగుదేశంపార్టీ రాష్ట్ర నాయకులు కేతినేని హరీష్, టిడిపి మండల అధ్యక్షులు సరికొండ, శ్రీనివాసరాజు, మాజీ ఎంపి వైస్‌చైర్మన్ ధూపాటి భద్రరాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు మొక్క కృష్ణార్జున్, నారపోగు ప్రసాద్, కొమ్మినేని సత్యనారాయణ, గుంటుపల్లి మహేష్ పాల్గొన్నారు.

## నా బిడ్డకు సాయం చేసి ప్రాణం పోయండి

**-ప్రాణపాయ స్థితిలో ఉన్న కూతురిని కాపాడాలని తల్లి వేడుకలు**

**ప్రజాపక్షం/తల్లాడ :** తన కూతురు ప్రాణాంతకరమైన వ్యాధితో బాధపడుతుందని, దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తే నిండు ప్రాణాన్ని కాపాడుకోవచ్చునని ఓ తల్లి వేడుకుం టుంది. వివరాల ప్రకారం తల్లాడకు చెందిన కుసుమరాజు లక్ష్మీ తన కూతురుకు వివాహ మైంది. ఇటీవల ఆమె ప్రాణాంతకమైన వ్యాధితో బాధపడుతోంది. గుండె మెదడుకు మధ్యలో ప్రమాదకరమైన రక్త గడ్డ ఉంది అది రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుందని, దీంతో ఆమె ప్రాణానికి ప్రమాదం ఉందని డాక్టర్లు చెప్పారని తెలిపారు. ప్రస్తుతం వెంటిలేటర్ పై వైద్యాన్ని అందిస్తున్నా రని, కళ్యాణికి నిరంతరం వెంటిలేటర్ సపోర్టు ఐరిస్ట్ రక్త గడ్డలను కరిగించే ట్రీట్మెంట్ అవ సరం ఉందని డాక్టర్లు తెలిపారని ఆమె చెప్పారు. వీటిని రక్త గడ్డలను కరిగించేందుకు ఆపరేష న్‌కు సుమారు 10 లక్షలు ఖర్చు అవుతుందని, ఇప్పటి వరకు తాము కొంత అప్పులు తీసుకు వచ్చి బిడ్డను కాపాడుకున్నామని, ప్రస్తుతం తమ దగ్గర ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలిపారు. దాతలు ముందుకొచ్చి నా బిడ్డను ఆదుకోవాలని వేడుకుంటుంది.

# సర్పంచ్, వార్డులకు 1,049 నామినేషన్లు



**-నామినేషన్ స్క్రూటీనిని పరిశీలించిన జెడ్పి సిఈవో**
**-మంగ్యాతండా గ్రామ పంచాయతీ ఏకగ్రీవం**



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రఘునాథపాలెం మండలంలో సర్పంచ్, వార్డు స్థానాలకు 1,049 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లకు శనివారం చివరి రోజు కావడంతో అర్ధరాత్రి వరకు నామినేషన్ ప్రక్రియ కొనసాగింది. మంగ్యాతండా గ్రామ పంచాయతీలో సర్పంచ్, వార్డు స్థానాలకు ఒక్కొక్క నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవం కానుంది. మండలంలో 37 గ్రామ పంచాయతీలకు గాను సర్పంచ్ స్థానాలకు 254 మంది అభ్యర్థులు, 308 వార్డు స్థానాలకు గాను 795 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఆదివారం నామినేషన్ల స్క్రూటీని చేపట్టారు. దరఖాస్తు చేసుకున్న పలువురు అభ్యర్థులు నామినేషన్ల స్క్రూటీనిలో పాల్గొన్నారు. మండల పరిధిలోని ఈర్లపుడి, మల్లేపల్లి నామినేషన్ కేంద్రాలను జెడ్పి సిఈవో దీక్షారైనా పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్క్రూటీనికి సంబంధించి ఎన్నికల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఎటువంటి తప్పులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఏ చిన్న తప్పు ఉన్న సంబంధిత నామినేషన్లను తిరస్కరించాలన్నారు. జెడ్పి సిఈవో తో పాటు ఎంపిడివో అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. హర్యాతండా, పాపటపల్లి, పువ్వాడ నగర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ స్థానాలకు అత్యధికంగా 12 మంది నామినేషన్లు దాఖలు చేశారు. మంగ్యాతండా గ్రామ పంచాయతీలో సర్పంచ్ స్థానానికి ఒకటి, ఆరు వార్డు స్థానాలకు ఒక్కొక్క నామినేషన్ దాఖలైంది. దీనితో ఆ గ్రామ పంచాయతీ ఏకగ్రీవం కానుంది. అయితే నామినేషన్ల ఉప సంహరణ అనంతరం అధికారులు ఏకగ్రీవానికి సంబంధించి అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. అదేవిధంగా మండలంలో పలు గ్రామ పంచాయతీలను ఏకగ్రీవం చేసేందుకు అధికార పార్టీకి చెందిన నాయకులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. రాములుతండా పంచాయతీలో నామినేషన్లు వేసిన వారితో చర్చలు జరిపినట్లు సమాచారం. అక్కడ ఏకగ్రీవం చేసుకునేందుకు నామినేషన్లు వేసిన వారు సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సమాచారం. ఉప సంహరణల అనంతరం ఏకగ్రీవాలకు సంబంధించి పూర్తి స్థాయిలో తేలనుంది. సోమవారం నామినేషన్లకు సంబంధించి అభ్యంతరాలను స్వీకరించనున్నారు. ఈనెల మూడు (బుధవారం) మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉంది. అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రకటించడంతో పాటు గుర్తులను కూడా అదే రోజు కేటాయించనున్నారు.

## ప్రజావాణి తాత్కాలికంగా రద్దు

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఎన్నికలు ముగిసే వరకు ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

## మూడు రోజులు వర్షసూచన

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** దిత్వా తుఫాన్ ప్రభావంతో ఖమ్మం జిల్లాలో మూడు రోజుల పాటు ఓ మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3,05,053 ఎకరాల్లో వరి పంట సాగు చేయడం జరిగిందని, 1,52,000 ఎకరాల్లో పంట కోత జరిగిందని, కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలుకు ధాన్యం సిద్ధంగా ఉందన్నారు. దిత్వా తుఫాన్ ప్రభావం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలతో పాటు పరిసర జిల్లాల్లో ఆదివారం, సోమ, మంగళవారాల్లో మోస్తారు వర్షం పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖాధికారులు తెలిపినట్లు ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉంచిన ధాన్యాన్ని టార్పాలిన్లతో భద్రపరిచి తడవ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వరి కోతలకు సిద్ధంగా ఉన్న రైతులు తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి కోరారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** అయ్యప్ప మాల ధరించిన స్వాముల ఇరుముడి కార్యక్రమం ఖమ్మం నగరంలోని కొత్తగూడెంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం కొత్తగూడెంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. 40 మంది మాల ధరించిన అయ్యప్ప స్వాములు 41 రోజుల పాటు దీక్ష అనంతరం శబరిమలై వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు ఇరుముడి కార్యక్రమాన్ని గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇరుముడి సందర్భంగా అయ్యప్ప స్వాముల కుటుంబ సభ్యులు, బంధువుల రాకతో గుడి ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఇరుముడి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రబోయిన గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీలో రేషన్ డీలర్ల పాత్ర కీలకం

**-రేషన్ డీలర్ల ఆత్మీయ సమ్మేళనంలో డిటి వెంకటేశ్వర్లు**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రజా పంపిణీలో రేషన్ డీలర్ల పాత్ర కీలకమైందని ఖమ్మం అర్బన్ డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన రేషన్ డీలర్ల సంక్షేమ, అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని గోపాలపురం సమీపంలో గల మామిడి తోటలో రేషన్ డీలర్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిటి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. నగర పరిధిలోని రేషన్ డీలర్లంతా తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇలా సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య రేషన్ డీలర్లు వారధులుగా పని చేస్తున్నారన్నారు. రేషన్ డీలర్ల కుటుంబ సభ్యులంతా సాయంత్రం వరకు వనంలో సరాదాగా గడిపారు. మహిళలకు పలు రకాల ఆటల పోటీలను నిర్వహించారు. పలువురు చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. రేషన్ డీలర్లు సైతం నృత్యాలు చేసి సందడిగా గడిపారు. అనంతరం డీలర్లందరిని మెమోంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం నగర అధ్యక్షులు వాకదాని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి ఉమారాణి, సయ్యద్ రఫీ, గోళ్ల మురళీ, షేక్ బిక్కన్, రత్నాకరం సాయికుమార్, ఉదారి రాధాకృష్ణ, మహేష్, శేఖర్‌బాబు, జి. భద్రయ్య, సుధాకర్‌రావు, లక్ష్మయ్య, ఖాజామియా, జానిమియా, ఖాసీం, మహిళాడీలర్లు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**ప్రజాపక్షం/వైరా:** వైరా డాక్టర్స్ అసోసియేషన్, లయన్స్‌క్లబ్ వైరా గ్రేట్ విజన్ సంయుక్తంగా నిర్వహించిన ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ప్రారంభించారు. అనంతరం శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం జీవనంలో ఆరోగ్యం కంటే ముఖ్యమైంది మరేది లేదు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను, అలాగే ప్రసూతి ఆసుపత్రి వైద్యులను ఆయన అభినందించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేని సన్మానించారు. ఈ వైద్యశిబిరంలో పలువురు వైద్యులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు 161.. వార్డులకు 626 నామినేషన్లు



**ప్రజాపక్షం/చింతకాని:** చింతకాని మండలంలో 26గ్రామపంచాయతీలకు గాను సర్పంచ్‌కు 161 నామినేషన్లు 248 వార్డులకు గాను 626 నామినేషన్లు దాఖలయ్యాయి. అత్యధికంగా వందనం సర్పంచ్‌కు 11 , రైల్వే కాలనీ గ్రామ సర్పంచ్‌కు 10 నామినేషన్లు దాఖలయ్యాయి. రేపల్లెవాడ గ్రామ పంచాయతీ సర్పంచ్‌తో సహా వార్డులన్నీ ఏకగ్రీవం కాగా, రాఘవాపురం సర్పంచ్ 6 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. కొదుమూరు గ్రామపంచాయతీ ఏర్పడిన నాటినుండి 1 వవార్డు సీపీఎం కు కంచుకోటగా ఉండగా ఈ సారి సిపిఐ అభ్యర్ధిని బొజ్జగాని శైలజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రేపల్లెవాడ సర్పంచ్ గా మడిపల్లి అంబిక , రాఘవాపురం సర్పంచ్‌గా కాంపల్లి కోటమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ 3వ తేదీ గడువు ముగిశాక ఎంతమంది బరిలో ఉంటారనేది తేలనుంది.

## ఎఫ్ఏసి తహాశీల్దార్‌గా సురేష్‌బాబుకు బాధ్యతలు



**ప్రజాపక్షం/వైరా:** వైరా తహశీల్దార్ శ్రీనివాసరావు సెలవుపై వెళ్లడంతో డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సురేష్‌బాబుకు ఫుల్ ఎడిషనల్ చార్జ్(ఎఫ్ఏసి)గా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని సమస్యలను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఇప్పటికే డిప్యూటీ తహశీల్దార్‌గా మండలంలో మంచి పేరు తెచ్చుకున్న సురేష్‌బాబు ఎఫ్ఏసి బాధ్యతలు చేపట్టడం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తారని పలువురు తెలుపుతున్నారు.

## రెడ్డిగూడెం సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్ధిగా మోదుగు బాలకృష్ణ

**-3న నామినేషన్ వేసేందుకు సిద్ధం**



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలంలోని కొడవటిమెట్ట(రెడ్డిగూడెం) గ్రామపంచాయతీ సర్పంచ్‌గా సామాజిక సేవకులు, బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ పోటీ చేయనున్నారు. సర్పంచ్ పదవి ఎస్సీ జనరల్‌కు కేటాయించడంతో ఆయన పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. స్వగ్రామానికి చెందిన బాలకృష్ణ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆర్థికంగా అంచెలంచెలుగా ఎదిగారు. వాటితో పాటు స్వచ్ఛందం సంస్థలు స్థాపించి ఎంతో మంది పేద విద్యార్థులకు నిరుపేదలకు అట్టడుగు వర్గాల వారికి సహాయ సహకారాలు అందించారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో తల్లాడ మండలం వ్యాప్తంగా వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు దుప్పట్ల పంపిణీ చేపట్టి సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా దూసుకెళ్లారు. ఈ నేపథ్యంలో స్వగ్రామానికి సేవ చేయాలనే తలంపుతో ఆయన బరిలో ఉండనున్నట్లు తెలిసింది. ఈ మేరకు డిసెంబర్ మూడో తేదీన ఆయన నామినేషన్ దాఖలు చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ మద్దతుతో సర్పంచ్‌గా బరిలో ఉంటున్నానని, ప్రజలందరూ అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సాయంగా ఆర్థికంగా తోడ్పాటు అందిస్తానని ఈ సందర్భంగా బాలకృష్ణ తెలిపారు.

## యువ భారత్ శక్తి దాతృత్వం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని రామానగరం గ్రామానికి చెందిన నక్క మనీషా గత కొన్ని రోజులుగా వెన్నుపూస సమస్యలతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. నిరుపేద కుటుంబం కావటంతో ఆర్థిక పరిస్థితి సహకరించక దాతల సాయం కోరగా విషయాన్ని తెలుసుకున్న యువ భారత్ శక్తి ఫౌండేషన్ సోషల్ మీడియా ద్వారా దాతల నుండి రూ. 45 వేలను సేకరించింది.ఆ మొత్తాన్ని కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ చేతుల మీదుగా మనీషా అన్న లక్ష్మ ణ్ రావుకి ఆదివారం అందజేసి దాతృత్వాన్ని చాటుకుంది. ఈ సందర్భంగా ఏసీపి వసుందర యాదవ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళ ప్రాణాలు కాపాడటానికి ముందుకు వచ్చి సహాయం చేసిన ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించి ఎంతో మందిని ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రిలో శిశువు మృతి



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు వంద పడకల ఆసుపత్రిలో రాత్రి శిశువు మృతి చెందింది. సర్జరీ చేయాల్సిన సమయంలో సాధారణ ప్రసవం కోసం డాక్టరు చేసిన ప్రయత్నాలు శిశువు మృతికి డాక్టర్లే కారణమని పినపాక మండలానికి చెందిన బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు.

**మృతి చెందిన శిశువుకి ఆక్సిజన్ పెట్టి భద్రాచలం తరలించారు.**

మణుగూరు వంద పడకల ఆసుపత్రిలో పినపాక మండలానికి చెందిన తోలెం రవికుమార్, అరుణ దంపతులు ప్రైవేట్ ఆస్పత్రి కంటే మెరుగైన వైద్యం అందుందని ప్రసవం కోసం మణుగూరు వంద పడకల ఆసుపత్రికి వచ్చారు. అరుణకు సర్జరీ చేసి ప్రసవం చేయాల్సిన సమయంలో సాధారణ ప్రసవం కోసం ప్రయత్నాలు చేశారు. దీంతో శిశువు మృతి చెందింది. మృతి చెందిన శిశువును గోప్యంగా వుంచి ఆక్సిజన్ పెట్టి భద్రాచలం కారులో తరలించారు. శిశువును పరీక్షించిన భద్రాచలం డాక్టర్లు మృతి చెంది చాలా సమయం గడిచిందని వెల్లడించారు. తమ బాబు డాక్టర్ల నిర్లక్ష్యం వలనే మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు.

## వైద్య శిబిరం విజయవంతం



**ప్రజాపక్షం/మణుగూరు:** మున్సిపాలిటీ పరిధిలోని చాపల మార్కెట్ ఏరియాలోని మాంటిశశోరి పాఠశాలలో ఏర్పాటుచే సిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఆదివారం సిఎస్బి బ్యాంక్ సహకారంతో భద్రాచలం పట్టణానికి చెందిన రాధా హాస్పటల్ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ మెగా హెల్త్ క్యాంపులో డాక్టర్ సాయి మోహన్ యాదవ్ ఎంబిబిఎస్, ఎండి జనరల్ ఫిజీషియన్, డాక్టర్ ఆలిన శాంతి గైనకాలజిస్ట్ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 300 మంది బిపి,షుగర్, థైరాయిడ్, వంటి జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించుకున్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. భద్రాచలం పట్టణంలో కొత్తగా రాధా హాస్పటల్ ప్రారంభించిన నాటి నుండి ప్రజల ఆదర అభిమానులను పొందారు. ఈ వైద్య శిబిరాన్ని మణుగూరు పట్టణానికి చెందిన ఎక్సెలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ అధినేత యూసఫ్ షరీఫ్, మణుగూరు ఆంధ్ర ప్రభ పిసి ఇంచార్జ్ టివైజేఏ జిల్లా అధ్యక్షులు మార్తి శ్రీనివాసరావు, భద్రాచలం అబ్రహం రాజేష్ సి ఎస్ బి బ్యాంక్ మేనేజర్, వారి సిబ్బంది, రాధ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాల పరిశీలన




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** పంచాయతీ నామినేషన్ కేంద్రాలను ఖమ్మం అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ పరిశీలించారు. మండలం లోని నేలకొండపల్లి, కోనాయిగూడెం, రాజేశ్వరపురం తదితర కేంద్రాలను పరిశీలించారు. నామినేషన్ కేంద్రాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆమె వెంట తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ పాల్గొన్నారు.

**అడిషనల్ డీసీపీ తనిఖీలు...**

మండలం లోని ముజ్జుగూడెం, నేలకొండపల్లి నామినేషన్ కేంద్రాలను ఖమ్మం అడిషనల్ డీసీపీ (లాఅండ్అరర్) ప్రసాద్ రావు తనిఖీ చేశారు. ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటిఅవాంచీనయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు తో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియామళి ని తప్పకుండా పాటించాలని సూచించారు.

## సత్ప్రవర్తన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/ఇల్లందు:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలం లోని రౌడీ షీటర్లకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను, సిఐ బత్తుల సత్యనారాయణలు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎన్నికల కోడ్, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మండలంలోని రౌడీ షీటర్ల ఎటువంటి అవాంఛనీయ సం ఘటనలు కానీ విద్వేష పూరిత గొడవలు, పాత కక్షలు లాంటివి పునరావృతం చేయకుండా, సత్ప్రవర్తన కలిగి ఉంటే వారిపై ఉన్న పాత కేసులు తీసివేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పోలీసుల సూచనలు పాటిస్తూ, ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండాలని, ప్రజలకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండాలని సూచించారు. సమస్యాత్మక అంశాలపై పోలీసులు నిఘా ఉంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్ఐ ఆలకుంట రాజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓ వైపు అన్నదాతల కష్టాలు.. మరోవైపు ప్రమాదాలు..!



**-రోడ్లపై ఆరబోసిన ధాన్యంతో ఇక్కట్లు**
**-పోలీసుల సూచనలు పాటించని అన్నదాతలు**

**ప్రజాపక్షం/వైరా:** అన్నదాతలు ఆరుగాలం ఎండనక వాననక రాత్రనక పగలనక కష్టపడి పండించిన పంటను ప్రభుత్వ నిర్దేశించిన తేమ శాతం పేరుతో కాటాలు వేయకపోవడంతో రోడ్లపై పండించిన వరి ధాన్యం ఆరబోసుకుంటున్నారు. వైరా మండలం స్టేజిపినపాక నుండి దాచాపురం వరకు రోడ్డుకి ఇరువైపులా ధాన్యాన్ని ఆరబోశారు. ఆరబోసిన ధాన్యంతో వాహనదారుల ప్రమాదాలకు కారణమవుతుంది అని పలువురు వాహనదారులు తెలుపుతున్నారు. రోడ్లపై ధాన్యాన్ని రెండు పక్కల ఆరబోయడం వలన వాహనదారులు ఎందురెదురుగా వచ్చినప్పుడు ప్రమాదం సంభవిస్తుందని ఆందోళన చెందుతున్నారు. గత మూడు రోజుల క్రితం దాచాపురం నుండి గరికపాడు వరకు ఉన్న రోడ్డుపైఉ ధాన్యాన్ని తప్పించడానికి ఎదురుగా వచ్చిన వాహనాన్ని ఢీకొనబోయారు. తృటిలో ప్రమాదం తప్పడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. రాత్రి వేళల్లో ఆరబోసిన ధాన్యం గుర్తుపట్టలేక ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాహనదారులు తెలుపుతున్నారా, రోడ్లపై ధాన్యం పోయకుండా ప్రత్యామ్నాయ ప్రదేశాల్లో ఆరబెట్టుకోవాలని, బాధ్యతతో వ్యవహరించాలని, ధాన్యం ఆరబెట్టుకోవాలని, బాధ్యతతో వ్యవహరించాలని, ధాన్యం ఆరబెట్టడానికి ఇళ్ల వద్ద పొలాల్లో ప్రత్యేక కల్లాలు ఏర్పాటు చేసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. అధికారులు రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసిన రైతులకు ప్రమాదాలపై అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**ధాన్యం ఆరబోసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి : ఎస్సై రామారావు**



రైతులు రోడ్లపై రెండు ప్రక్కల ధాన్యం పోయవద్దని రెండు ప్రక్కల ధాన్యం పోయడం వలన వాహనదారులు ఇబ్బంది పడటంతో పాటు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయని వైరా ఎస్సై పుప్పాల రామారావు అన్నదాతలను కోరారు. రైతులు సాధ్యమైనంత వరకు ఖాళీ స్థలాల్లో ఇళ్ల మధ్య ఖాళీ స్థలం ఉంటే ధాన్యాన్ని ఆరబోసుకోవాలని పూర్తిగా రెండు ప్రక్కల ధాన్యం పోయం వలన ఎదురెదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అదేవిధంగా రోడ్లపై ధాన్యం ఆరబోయకుండా ఇప్పటికే పలుసార్లు పలు గ్రామాల్లో రైతులకు సూచనలు చేయడం జరిగిందని, మరోసారి రైతులకు సూచనలు చేస్తామని ఎస్సై రామారావు తెలిపారు.

## జూలూరుపాడులో గిరిజన అభ్యర్థులు మాత్రమే పోటీ చేయాలి

**ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్**



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడులో గిరిజన అభ్యర్థులు మాత్రమే పోటీ చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం లంబాడీ హక్కుల పోరాట సమితి వైరా నియోజకవర్గ ఇంచార్జ్ లకావత్ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిగా ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ హాజరై మాట్లాడుతూ గౌరవ భారత రాష్ట్రపతి ఉత్తర్వులు తేది.07.12.1950 ప్రకారం జూలూరుపాడు షెడ్యూల్డ్ గ్రామం. భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్. ఆర్టికల్ 244(1) ఐఎక్స్ వ భాగం 243 (ఎం) కల్పించిన హక్కుల ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక సర్పంచ్ ఎన్నికలకు గిరిజనులు మాత్రమే అర్హులు అని, కానీ, గిరిజనేతరులు తమ రాజకీయ లబ్ది కోసం జూలూరుపాడు సర్పంచ్ ఎన్నికలు ఆపుటకు గౌరవ తెలంగాణ హైకోర్టు నుండి ఇంటీరియం ఆర్డర్ (ఐఆర్) తేవడం జరిగిందని, ఇది గిరిజన హక్కులను కాలరాయడానికి కుట్ర అని అన్నారు. డిసెంబర్ 2025 స్థానిక గ్రామపంచాయితీ సర్పంచ్ ఎన్నికలలో ఏజెన్సీ ప్రాంతమైన జూలూరుపాడులో గిరిజన అభ్యర్థులు మాత్రమే పోటీ చేయాల్సి వుంది. కానీ గిరిజనేతరులు, రాజకీయ పార్టీల నాయకులు ఏకమై గిరిజనేతరులతో గౌరవ తెలంగాణ హైకోర్టులో తప్పుడు సమాచారంతో డబ్ల్యూపి నెం..29921/2025, తేది :.25.11.2025 ద్వారా పిటిషన్ వేయించి ఎన్నికలు ఆపడానికి కుట్ర పన్ని ఇంటీరియం ఆర్డర్ తెచ్చారని, ఇది భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్ కు విరుద్ధం అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం షెడ్యూల్డ్ ఏరియా భూ బదలాయింపు నిషేధ చట్టం 1/59 మరియు సవరణ చట్టం 1/70, 73 రాజ్యాంగ చట్ట సవరణ 1992 ద్వారాగా షెడ్యూల్. షెడ్యూల్ ప్రాంతం పీఆర్ వ్యవస్థ కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దిలీప్ సింగ్ భూరియా పంచాయతీ షెడ్యూల్ ప్రాంతాల విస్తీర్ణ చట్టం 1996 లో పెసా చట్టం అమల్లోకి వచ్చింది అన్నారు. జూలూరుపాడు షెడ్యూల్డ్ ప్రాంతమని, కావున, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, గౌరవ తెలంగాణ హైకోర్టు నందు కౌంటర్ దాఖలు చేయాలని, జూలూరుపాడు సర్పంచ్ ఎన్నికలలో గిరిజన అభ్యర్థులతోనే ఎన్నికలు జరపాలన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ కోర్ట్ నందు పిటిషన్ దాఖలు చేసి జూలూరుపాడు పంచాయతీ నందు ఎన్నికల సజావుగా జరిగేలా చూడాలని రాజేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘునాయక్ గోర్, బంజారా నాయకులు రాందాస్ నాయక్, దుర్గాప్రసాద్ నాయక్, ఎల్హెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుశాల్ నాయక్, బంజారా సంఘం హరినాయక్, జీవన్ నాయక్, మాజీ ఎంపీటీసీ రాంజీ నాయక్, లక్ష్మణ్ నాయక్, రాందాస్ నాయక్, రామరావు, వంశీ నాయక్, లక్ష్మణ్ నాయక్, జీవన్ నాయక్, గంగులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సదాశివునిపాలెం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా చాట్ల దుర్గ?



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పంచాయితీ ఎన్నికలకు సమయం సమీపిస్తుండటంతో గ్రామాల్లోని ఆయా పార్టీల అధినాయకత్వాలు గెలుపు గుర్రాలను సిద్ధం చేస్తున్నాయి. మారిన సమీకరణాల దృష్ట్యా గ్రామాలలో ఎన్నికల హడావుడి మొదలవ్వగా ఆశావహులు తమ పేర్లను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు. అయితే కొన్ని గ్రామాలలో జరిపిన సర్వేలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు నల్లేరుపై నడికేనని తెలటంతో సర్పంచ్ అభ్యర్థులు సీటు తమదంటే, తమదంటూ ప్రచారం చేస్తున్నారు. మండల పరిదిలోని సదాశివునిపాలెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా దాదాపు చాట్ల దుర్గ పేరు ఖరారైనట్లేనని ప్రచారం గ్రామంలో జోరుగు జరుగుతుంది. మొదటి నుంచీ కాంగ్రెస్ సిద్ధాంతాలను విశ్వసించి, కాంగ్రెస్ కుటుంబంగా ప్రజలకు సేవ చేస్తూ నిలిచిన చాట్ల కుటుంబానికి చెందిన చాట్ల దుర్గ ఈసారి సర్పంచ్ పదవికి పోటీ చేస్తుండటం ఆ కుటుంబానికి గ్రామంలో మంచి పేరు ప్రఖ్యాతలు ఉండటం కూడా ఆమె గెలుపు సహకరిస్తున్నాయి. ఈ కుటుంబానికి ఉన్న ప్రజా సేవా పరంపరలో భాగంగా, రెండు సార్లు వార్డు మెంబర్ గా పని చేసి ప్రజల సమస్యలను దగ్గర నుంచి చూడటమే కాకుండా పేదల కోసం నడుంబిగించి, పరిష్కార మార్గాలను అనుభవంతో అమలు చేశారు. ఆమె భర్త చాట్ల లక్ష్మయ్య ప్రజాసేవా పంథాలో ముందుండే నాయకుడు. ఆయన ఎంపీటీసీగా పోటీ చేసి ప్రత్యర్థిపై కేవలం స్వల్ప ఓట్ల తేడాతో మాత్రమే ఓడిపోయి, ప్రజల్లో ఉన్న ఆదరణను మరోసారి నిరూపించారు. ఏళ్ల తరబడి ప్రజల అండ దండలతో ఎదిగిన ఈ కుటుంబంపై గ్రామ ప్రజల చూపు ఇంకా అలాగే నిలిచింది. ప్రజాసేవే ధ్యేయంగా పనిచేసే చాట్ల దుర్గ సర్పంచ్ పదవికి అర్హురాలిగా ప్రజల నమ్మకాన్ని పొందుతున్నారు. వివాద రహితులుగా, సౌమ్యులుగా ఈ కుటుంబానికి మంచి పేరు ఉంది.

## సందడి లేని నామినేషన్‌ల పర్వం..!


**- 36 సర్పంచ్ పదవులకు ఒక నామినేషన్**
**- 282 వార్డులకు ఒకే ఒక్క నామినేషన్ ధాఖలు**



**ప్రజాపక్షం/పాల్వంచ :** మండల వ్యాప్తంగా 36 పంచాయితీలు, 282 వార్డులకు గాను నామినేషన్‌ల స్వీకరణకు ఉల్వనూర్, లక్ష్మీదేవిపల్లి (యు ), మల్లారం గ్రామాలు ఉల్వనూరు పంచాయితీ కార్యాలయంలో, బంజర రైతు వేదికలో బంజర, చంద్రాలగూడెం, రేగులగూడెం, సత్యనారాయణపురం ( మొండికట్ట ) మందెరికలపాడు, కారెగట్టులకు సత్యనారాయణపురం పాఠశాల,సూరారం,కొత్తసూరారం, పాండురంగాపురం తండాలకు సూరారం పంచాయితీ కార్యాలయం, పాండురంగాపురం గ్రామ పంచాయితీలో పాండురంగాపురం, తవిశలగూడెం, ఇల్లందులపాడుతండా, యానంబైల్ పంచాయితీ కార్యాలయంలో పాయకారి యానంబైల్, ప్రభాత్‌నగర్, యానంబైల్, కోడిపుంజులవాగు పాఠశాలలో కోడిపుంజులవాగు,పునుకుల, కిన్నెరసాని, బసవతారకకాలని, లక్ష్మీదేవిపల్లి(ఎల్ ),నాగారం గ్రామాలకు బసవతారక కాలనీ పంచాయితీ కార్యాలయం, కేశవాపురం పంచాయితీ కార్యాలయంలో కేశవాపురం, బిక్కుతండా, సోములగూడెం గ్రామాలు, తోగ్గూడెం, రంగాపురం, జగన్నాధపురం గ్రామాలు జగన్నాధపురం రైతు వేదికలో, నాగారం పంచాయితీలో నాగారం, సంగం, నారాయణరావుపేట ఎస్ఐ కాలని, దంతెలబోర ఎస్‌సి కాలని పాఠశాలలో దంతెలబోర,ఎస్‌సి కాలని, దంతెలబోర, బంద్రుగొండలకు మొత్తం 12 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆదివారం నుండి డిసెంబర్ 2వ, తేదీ వరకు నామినేషన్‌లను స్వీకరిస్తారు. మొదటి రోజు నారాయణరావు పేట ఎస్‌సి కాలనీ చెందిన జి. వెంకటేశ్వర్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా నారాయణరావుపేట ఎస్‌సి కాలనీ పంచాయితీ ఒకటవ వార్డు మెంబర్‌గా, కోడిపుంజులవాగు సర్పంచ్‌గా అభ్యర్థిగా భూక్యా విజయలు తమ నామినేషన్ ధాఖలు చేశారు. పలువురు ఆశావహులు ఆదివారం కావటంతో ఆసక్తి చూపలేని, కాగా మద్యాహ్నం వరకు అధికారుల నుండి పూర్తి పత్రాలను సరఫరా చేయలేదని తెలుస్తోంది.

## ఏకాభిప్రాయం దిశగా పలు పంచాయతీలు..!

**-రెండు ప్రధాన పార్టీల మధ్య కుదిరిన ఆసక్తికర ఒప్పందాలు**
**-లక్ష్మీ పురం, మోరంపల్లిబంజర్‌లో**
**-రహస్య మంతనాలు**




**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఏకాభిప్రాయ దిశగా పలు పంచాయితీలు బూర్గంపాడు మండలంలో ప్రధాన పార్టీలు ముందుకు సాగుతున్నాట్లు విశ్వసనీయ సమాచారం. రాజకీయాల్లో మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరని మరోసారి రాజకీయ నాయకులు ముందుకు సాగుతున్నారు. గ్రామాల అభివృద్దే ధ్యేయంగా రెండు ప్రధాన పార్టీలు సైతం చేయి చేయి కలుపుకుని, ఏకాభిప్రాయ దిశగా ముందుకు సాగడం మండలంలో ఆసక్తి రేపుతోంది.

**లక్ష్మీ పురం, మోరంపల్లిబంజర్‌లో...**

ముందుగా మండలంలోని లక్ష్మీ పురం గ్రామ పంచాయితీ సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా చేసే దిశగా లక్ష్మీ పురం గ్రామం వేదికగా కీలక సమావేశం జరిగినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో రెండు ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఒకే వేదిక పైకి వచ్చి సుదీర్ఘంగా చర్చించినట్లు వినికిడి. ఎన్నికల నిర్వహణ వల్ల గ్రామంలో అవవసరపు మనస్పర్ధలు, ఆర్థిక నష్టం తప్పవని భావించిన నేతలు, ఏకగ్రీవమే శరణ్యమని నిర్ణయానికి వచ్చినట్లు విశ్వనీయ సమాచారం. ఈ సమావేశంలో లక్ష్మీ పురం పంచాయితీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లను పంచుకునేందుకు ఇరు పార్టీలు సమతించినట్లు దానికి ప్రకారం ఒప్పందానికి వచ్చినట్లు తెలుస్తోంది. దీనికిపై అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి సర్పంచ్, ఉపసర్పంచ్‌కి ప్రతిపక్ష బిఆర్ఎస్ అభ్యర్థికి ఈ మేరకు ఇరు నాయకులు అంగీకారంలో ఎన్నికల ఖర్చును మిగిల్చి ఆ మొత్తాన్ని గ్రామ పంచాయితీ అభివృద్ధికి, మౌలిక వసతులను వినియోగించాలని ఈ వేదికపై నిర్ణయించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఇదే బాటంలో మండలంలో మరో గ్రామ పంచాయితీ ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయితీలో సైతం అధికార కాంగ్రెస్ పార్టీకి సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీకి ఉపసర్పంచ్ ఇచ్చే విధంగా రాజకీయం నడుస్తున్నట్లు సమాచారం. ఈ పంచాయితీల్లో ఎన్నికలు లేకుండానే పదువులు పంచుకునేలా తెరవెనుక రాజకీయ పావులు కదుపుతున్నారని పలువురు తెలుపుతూ రహస్య మంతనాలు జరుపుతున్నట్లు వికిడి. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఇలా ఒక్కటవ్వడం మండల రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఒక వేళ ఈ ఏకగ్రీవ ఒప్పందాలు అమలైతే, ఇది గ్రామ పంచాయితీల అభివృద్ధి దోహపడుతుందా లేక రాజకీయ సద్దుబాటుగానే మిగిలిపోతుందా అనేది వేచి చూడాలి.

## టీఎస్‌యూటిఎఫ్ కరకగూడెం మండల నూతన కమిటీ ఎన్నిక



**-అధ్యకులుగా భూక్య శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కోట్ల సూర్యనారాయణ రాజు**

**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మండల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ 12 వ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి కోట్ల సూర్యనారాయణ రాజు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులకు మెరుగైన పిఆర్‌సిను వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, పెన్షనర్లకు సంబంధించిన అన్ని రకాల బకాయిలు వెంటనే చెల్లించాలని, అదే విధంగా ఉపాధ్యాయులను ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయించాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన మినహాయింపును ఉద్దేశించి మాత్రమే ఉపాధ్యాయులు టెట్ పరీక్ష రాయలేదని, ఇప్పుడు అకస్మాత్తుగా ఐదు సంవత్సరాలు సర్వీస్ కలిగిన ఉపాధ్యాయులు అందరూ తాము సర్వీస్ లో కొనసాగాలంటే, ప్రమోషన్ పొందాలంటే ఉపాధ్యాయులు తప్పక ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ పాస్ కావాలని నిబంధన విధించడం సరి కాదని తెలిపారు. వెంటనే విద్యాహక్కు చట్టాన్ని సవరించి ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టాన్ని సవరించి ఉపాధ్యాయులు టెట్ నుండి గ్రహించాలని కోరారు. అదే విధంగా ఉపాధ్యాయులకు రావాలసిన పెండింగ్ డిఏ లను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి నివేదిక తెప్పించుకొని మెరుగైన పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం కరకగూడెం మండల శాఖకు సంబంధించి ఎన్నిక జరిగింది. ఎన్నికకు ఎన్నికల అధికారిగా రాష్ట్ర కమిటీ సభ్యులు బి. రాజు అబ్జర్వర్లుగా జిల్లా కార్యదర్శులు బి. రాము, పాషా గారు వ్యవహరించారు. మండల నూతన కమిటీ మండల అధ్యక్షులుగా భూక్య శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కోట్ల సూర్యనారాయణ రాజు, ఉపాధ్యక్షులుగా వై. సర్వేశ్వరరావు, బి. భావ్ సింగ్, కోశాధికారి గా రఘు, కార్యదర్శులుగా సుజాత, ప్రసాద్, మహిళా కన్వీనర్ గా ఎస్.సరోజినీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఉషా ఇంటర్నేషనల్ ఆర్థిక సహకారంతో సర్వోదయ ఆర్గనైజేషన్, కృషి స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించారు. ఈ కేంద్రం ఉషా సిలై స్కూల్ ప్రోగ్రాంలో భాగంగా నిరుపేద మహిళలు అయినటువంటి పదిహేను గ్రామాల నుండి గ్రామానికి ఒకరిని ఎంపిక చేశారు. తొమ్మిది రోజులపాటు వారు ఇక్కడే ఉంటూ రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, లైఫ్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, కుట్టుపని స్కిల్స్ నేర్పించారు. తొమ్మిదిరోజుల శిక్షణ అనంతరం వారికి సర్టిఫికెట్ అందించారు. ఈసందర్భంగా డిప్యూటీ మేనేజర్ రాజ్ కుమార్ పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీటి ద్వారా వారు వారి గ్రామాలకు వెళ్ళి సిలై స్కూల్ ఓపెన్ చేసుకుని వారి జీవనోపాధి మెరుగు పరుచుకునేలా తోడ్పాటు అందించడం జరిగిందన్నారు. మిషన్ అలాగే సిలై కిట్ అందజేశారు. ఈకార్యక్రమంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు పల్లే పాటి దామోదర్ రావు, కృషి ఎన్‌జీవో నుండి డైరెక్టర్ పోతగాని కృష్ణారావు, కోఆర్డినేటర్ కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత నామినేషన్ల ప్రక్రియ షురూ..




**ప్రజాపక్షం/చంద్రుగొండ:** స్థానిక సంస్థల ఎన్నికల రెండో విడత నామినేషన్ల స్వీకరణలో భాగంగా మండలంలో నామినేషన్ల దాఖలు పర్వం ఆదివారం ప్రారంభమైంది. దామరచర్ల, గానుగపాడు పంచాయితీల్లో ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు, రావికంపాడు ఐదుగురు వార్డు సభ్యులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. ప్రతి అభ్యర్థికి కొత్తగా బ్యాంక్ అకౌంటు ఉండాలనే ఈసీ నిబంధనలతో నామినేషన్ల ప్రక్రియ ఆలస్యమవుతుందని, పాత బ్యాంక్ అకౌంట్లను అనుమతించాలని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఈసీ కోరుతున్నారు. మరో రెండు రోజుల్లో రెండో విడత నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది. పోలీస్ కేంద్రాల వద్ద పోలీస్‌లు 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. అదే విధంగా మద్దుకూరు సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థిగా కొడెం కృష్ణవేణి నామినేషన్ వేయగా, బిజెపి కూటమి బలపరిచింది. గానుగపాడు గ్రామంలో స్వాతంత్ర అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ వాసం లలిత శివజ్యోతి పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా డిఎస్ఐ అబ్దుల్ రహెమాన్, సిఐ శ్రీలక్ష్మి , ఎస్ఐ శివరామకృష్ణలు పర్యవేక్షించారు.

## దుర్గాప్రసాద్ కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/ఏన్కూరు :** మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామానికి చెందిన బత్తుల దుర్గాప్రసాద్ ఇటీవల ప్రమాదవశాత్తు సాగర్ కాలువలో జారి పడి మరణించాడు. విషయం తెలుసుకున్న ఆదే గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మెడికల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ బొర్రా తిరపయ్య ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు. తిరపయ్య ఇటీవల కాలంలో మృతి చెందిన పలు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు. తిరపయ్య తిమ్మరావుపేట గ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో గ్రామంలో ఎలాంటి కార్యక్రమాలకైనా తన చేతనైనంత సహాయాన్ని అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తెప్పల సత్యం, మేడ వెంకటేశ్వర్లు, ఇస్సన్నపల్లి నాగేశ్వరరావు, వేముల సీతారాములు, బండ ఎల్లయ్య, బత్తుల ఎల్లయ్య, ఎస్కే ముస్తఫా, రాయల ప్రశాంత్, దేవల ఎల్లయ్య, కుంచపు వెంకన్న, వేముల నాగరాజు, బొర్ర నరేష్, బత్తుల రమణి, చింతల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగాపురంలో ఎన్నికల బహిష్కరణ



**ప్రజాపక్షం/పాల్వంచ :** మండల పరిధి పాండురంగాపురం గ్రామంలో పార్టీలకు అతీతంగా ఎన్నికలను బహిష్కరిస్తున్నారు. ఎస్‌టి జనాభా లేని ఆ గ్రామంలోని 8 వార్డులకు గాను నాలుగు వార్డులను ఎస్‌టి, నాలుగింటిని జనరల్, సర్పంచ్ ఎస్‌టికి రిజర్వ్ చేశారు. అధికారుల తప్పుడు సర్వే చేసి గ్రామ సర్పంచ్ స్థానాన్ని ఎస్‌టీలకు రిజర్వేషన్ చేశారని ఆరోపించారు. పార్టీలకు అతీతంగా ప్రజలు ఒక్కటయ్యారు. నామినేషన్ స్వీకరణ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఎన్నికల బహిష్కరణ చేస్తున్నామని తెలిపారు. దీనితో ఆగ్రామంలో ఒక్కరు కూడా నామినేషన్ వేయటానికి ముందుకు రాలేదు.

# బిఆర్ఎస్ నుంచి సిపిఐలోకి భారీ చేరికలు



**- పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించిన సిపిఐ నేతలు మౌలానా, దండి, పుచ్చకాయల**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలంలోని పల్లెగూడెం బిఆర్ఎస్ నుంచి 75కుటుంబాలు ఆదివారం సిపిఐలో చేరాయి. వీరు బీఆర్ఎస్ మండల నాయకుడు కళ్లెం సీతయ్య ఆధ్వర్యంలో సిపిఐ పాలేరునియోజకవర్గ నాయకులు లింగ వెంకటనారాయణ చొరవతో వచ్చారు. పార్టీలో జాయినైన వారికి సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్ పార్టీ జెండాలను కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో జయినైన కళ్లెం సీతయ్య, బొమ్మిల ముత్తయ్య, కృష్ణ, ఊబిది కొరవి, అలేటి వెంకన్న, కళ్లెం ఉప్పలయ్య, వెంకటమ్మ మాట్లాడారు... ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ చేస్తున్న పాలన అభివృద్ధికి ఆకర్షితులై తమతో పాటు తమ కుటుంబాలు చేరినట్లు తెలిపారు. బలమైన సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేసేలా సైనికుల్ల పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కళ్లెం ముత్తయ్య, మాజీ ఎంపిటీసీ అన్నమ్మ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ సానుభూతిపరురాలు విజయమ్మ మృతి



**- నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లోని 28వ డివిజన్‌కు చెందిన గుండెపూడి విజయమ్మ(69) గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమర్తెలు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవరగ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు, మున్సిపాలిటీ నాయకులు పొన్నెకంటి రామకృష్ణ, మేళ్లచెర్వు పెద్ద లాలయ్య, వెంపటి రాము, లగిశెట్టి రమేష్, తనకం భాస్కర్, సిపిఐ సోషల్ మీడియా ఇంచార్జ్ రెబ్బగొండ్ల గోపి పాల్గొన్నారు.


# ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా




**శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి**

**ప్రజాపక్షం/కల్లూరుః** ఎమ్మెల్యే ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని స్థానిక శాసన సభ్యురాలు మట్టా రాగమయి అన్నారు. కల్లూరు లోని మార్కెట్ యార్డ్ లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా కమిటీ విస్తృత విస్తృత స్థాయి సమావేశం షేక్ రంజాన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. మొదటిగా కొత్త బస్టాండ్ నుంచి మార్కెట్ కమిటీ వరకు భారీ ర్యాలీ ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలతో ర్యాలీ జరిగింది .అనంతరం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యురాలు మట్టా రాగమయి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఉపాధ్యాయులు స్నేహభావం, ఆదర్శనీయం, కలిగి ఉంటారని భావితరాలకు విద్యార్థులను మార్గదర్శకులుగా తీర్చిదిద్దుతున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేందుకు తయారు చేస్తున్నారని ఉపాధ్యాయుల శ్రమ గుర్తించ తగినదని అన్నారు. ఉపాధ్యాయుల్లో నూతనంగా ప్రవేశపెట్టిన కుటుంబ సంక్షేమ నిధి ఎంతో ఉపయోగకారిగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలు గడుస్తున్నా హామీలు నెరవేర్చడంలో విఫలమైందని విశ్రాంత ఉపాధ్యాయుల బకాయిలు పెండింగ్ బిల్లులు, పెండింగ్ డిఏలు, పిఆర్సి సాధనకు, ఆరోగ్య కార్డులు, సిపిఎస్ రద్దు తదితర సమస్యల పరిష్కారం కోసం త్వరలో ఐక్యంగా పోరాడేందుకు సిద్ధం కావాలని కోరారు. నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ టెట్ రద్దుకు పోరాటంకు యుటిఎఫ్ సిద్ధం కావాలని ఉపాధ్యాయ సంఘాన్ని కోరింది. ఈ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా నలుమూలల నుంచి వందలాదిమంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు కార్యదర్శి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు సోమ్లా నాయక్ తో పాటు తదితరులు జిల్లాస్థాయి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మృతి చెందిన ఉపాధ్యాయుల చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తూ ఓదార్పును ధైర్యాన్నిస్తూ వారి కుటుంబాలకు అండగా ఉంటామని సభలో ఉపాధ్యాయ సంఘం పేర్కొంది.

# జమలాపురం సర్పంచ్‌గా తుళ్లూరి నిర్మలకుమారి ఏకగ్రీవం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని జమలాపురం గ్రామ సర్పంచ్‌గా ఖమ్మం కేఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరి కోటేశ్వరరావు సతీమణి నిర్మలకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జమలాపురం గ్రామపంచాయతీ ఓజి జనరల్ కావడంతో గ్రామానికి వారు చేసిన అభివృద్ధి పనులను, సహాయ సహకారాలను దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులంతా ఖమ్మం వెళ్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీరే పోటీ చేయాలని ఏక కంఠంతో అనడంతో ఖమ్మం కేఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు సతీమణి నిర్మలకుమారి సర్పంచ్‌గా నామినేషన్ వేయగా ఏకగ్రీవంగా ఎన్నిక కావటం జరిగింది. జమలాపురం గ్రామానికి చెందిన నిర్మలకుమారి తాత ముల్పూరి వెంకటరత్నం(బుల్లయ్య) గ్రామ సమస్యలపై స్పందిస్తూ స్వర్గీయ శీలం సిద్ధారెడ్డి ఆనంగ శిష్యుడిగా గ్రామంలో ఏ సమస్య వచ్చిన బుల్లయ్య ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతుందని నమ్మకాన్ని కల్పించి గ్రామాన్ని ఒక తాటిపై నిలిపాడు. ఆయన బాటలోనే ఆయన కుమారుడు నిర్మలకుమారి తండ్రి జగపతిరావు(పటేల్ ) కూడా మొదటి నుండి తండ్రి అడుగుజాడల్లో గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. పటేలుగా అనంతరం విఆర్‌ఏగా మండలంలో సేవలు అందిస్తూ గ్రామ అభివృద్ధిపై స్పందించే వారు. మొదటి నుండి కూడా గ్రామ ప్రజా ప్రతినిధిగా పనిచేయాలని కోరిక బలంగా ఉండేది. ఎలాగైనా గ్రామపంచాయతీ తమ ఆధీనంలో ఉండే విధంగా గ్రామస్తుల మద్దతు కూడగట్టుకున్నారు. 2010గ్రామపంచాయతీ ఎన్నికల్లో జమలాపురం గ్రామపంచాయతీ ఎస్సీ రిజర్వుడు కావడంతో ముప్ప స్వప్నకుమారిని తమ వర్గం నుండి సర్పంచ్‌గా ఎన్నిక చేసుకుని తన సోదరుని కుమారుడు మూల్పూరి శ్రీనివాసరావు ఉపసర్పంచ్‌గా ఎన్నుకుని గ్రామపంచాయతీపై తన ముద్రను వేసుకున్నారు. అనుకోకుండా అనారోగ్య కారణాలతో నిర్మలకుమారి తండ్రి జగపతిరావు మృతి చెందారు. 2020 గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ జనరల్ మహిళ కావడంతో మూల్పూరి శ్రీనివాసరావు సతీమణి మూల్పూరి స్వప్న అన్ని పార్టీ మద్దతుతో విజయం సాధించారు. మరల ఈ ఎన్నికల్లో జమలాపురం ఓసి జనరల్ కావడంతో ప్రజల అభీష్టం మేరకు తుళ్లూరి నిర్మలాకుమారి నామినేషన్ వేయగా గ్రామప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్‌గా ఎన్నికైన నిర్మలకుమారి మాట్లాడుతూ జమలాపురం గ్రామ అభివృద్ధికి తనవంతుగా పాటుపడుతానని హామీ ఇచ్చారు.

# మధిరలో ఐదు పంచాయతీలు ఏకగ్రీవం



**ప్రజాపక్షం/మధిర :** మధిర నియోజకవర్గంలో నాలుగు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మధిర మండలం సిద్ధినేనిగూడెం, బోనకల్ మండలంలోని కలకోట, చింతకాని మండలంలోని రేపల్లెవాడ, రాఘవాపురం గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. రాఘవాపురం గ్రామ పంచాయతీని సిపిఐ పార్టీ మద్దతుదారులు ఏకగ్రీవం చేసుకోగా, సిద్ధినేనిగూడెం కలకోట ,రేపల్లెవాడ గ్రామపంచాయతీలను అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు దక్కించుకున్నారు. మధిర మండలం సిద్ధినేనిగూడెం గ్రామపంచాయతీ మధిర మండల కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషక్షర్ సొంత గ్రామం. ఆ గ్రామ పంచాయతీ ఎస్సీ మహిళకు రిజర్వ్ అయింది. దీంతో సూరంశెట్టి కిషోర్ అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వేల్పుల వెంకటరావమ్మ సర్పంచ్‌గా ఏకగ్రీవం అయ్యేందుకు కృషి చేశారు. బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ సతీమణి పైడిపల్లి అనిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్ కోడలు మడుపల్లి అంబిక చింతకాని మండలం రేపల్లెవాడ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జమలా పురం గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానం ఏకగ్రీవం అయింది. స్క్రూట్నీలో ప్రత్యర్థి నామినేషన్ తొలగించడంతో కాంగ్రెస్‌కు చెందిన తుళ్లూరి నిర్మల కుమారి ఏకగ్రీవంగా ఎన్నికయింది.



# పౌరహక్కుల పట్ల అవగాహన అవసరం




**ప్రజాపక్షం/చింతకాని:** పౌరహక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ బాబ్జీప్రసాద్ పేర్కొన్నారు. పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని నరసింహాపురంలో సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరహక్కులు , విధులు, భాధ్యతలు పట్ల వారికి అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ అధికారి వెంకటేశ్వరరావు, గిర్దావర్లు జగదీష్, ఏకవీర , గ్రామస్థులు పాల్గొన్నారు.

# జననివాసాల మధ్య సెల్‌టవర్ నిర్మించొద్దు

**-సెల్ టవర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్తుల ఆందోళన**



**ప్రజాపక్షం/వైరాః** వైరా మండల పరిధిలో సిరిపురం కెజి గ్రామంలో సెల్‌టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని గ్రామస్థులు నిరసన తెలిపారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా టవర్ల నిర్మాణం జరుగుతుండటం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారిలో సెల్ టవర్ నిర్మాణం చేపట్టడం వలన వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలపై తీవ్ర ప్రభావం చూపి చర్మ సంబంధిత క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని స్థానిక పంచాయతీ సెక్రటరీకి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే విచారణ జరిపించి నిర్మాణ పనులను నిలిపివేయాలని అధికారులు కోరారు.

# మౌలాలికి అరుదైన గౌరవం



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండలం పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న మహమ్మద్ మౌలాలికి అరుదైన గౌరవంతో పాటు నేషనల్ ఐడియల్ ఇన్సర్మేషన్ అవార్డు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం జరిగిన సభలో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు. గణిత శాస్త్రంలో విద్యార్థులకు అందిస్తున్న మెళకువలు సులభతరం చేస్తూ సేవలను గుర్తు చేస్తూ వారికి అవార్డును అందించారు. అవార్డును అందుకోవడం పట్ల మండల పరిధిలోని పలు ఉపాధ్యాయ సంఘాలు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు గ్రామస్తులు మండల ప్రజలు హర్షిస్తూ అభినందించారు.

# షుగర్ ఫ్యాక్టరీలో చెరకు క్రషింగ్ ప్రారంభం



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ లో చెరకు క్రషింగును ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ చల్లగుళ్ళ నాగేశ్వరరావు, రఘునాథ్ బాబులు ఆదివారం ప్రారంభించారు. తొలుత ఫ్యాక్టరీలోప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రైతులు కార్మికులు సమక్షంలో చెరకు గడలను మిషనరీలలో వేసి క్రషింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగావైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, సివిల్ ఇంజనీర్ రఘునాథ్ బాబు మాట్లాడుతూ రైతులను ఫ్యాక్టరీ అన్ని విధాల ఆదుకుంటూ రాయితీలిస్తూ రుణాలు మంజూరు చేస్తుందని అన్నారు. ఈ ఏడాది సిజన్లో తమ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో కేవలం రూ 25 వేల టన్నులు చెరకు క్రషింగ్ చేయనున్నట్లు తెలిపారు. రైతులందరూ చెరుకు సాగు పై దృష్టి సారించి ఫ్యాక్టరీ అభివృద్ధికి సహకరించాలని రైతులను వారు కోరారు. చెరకు టన్నుకు మద్దతు ధర రూ 3,500 రూపాయలు చెల్లించనున్నట్లు తెలిపారు.రైతులు సకాలంలో చెరకు నరికి ఫ్యాక్టరికి తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేన్ అడ్వైజర్ నరసింహమూర్తి, పర్సనల్ మేనేజర్ కుమార్, అకౌంటెడ్ శ్రీనివాసరావు, చంద్ర, పలువురు ఫ్యాక్టరీ కార్మికులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్




ప్రజాపక్షం/పాల్వంచ : ఎలాంటి పొరపాట్లకు, తప్పిదాలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ జితేష్‌వి. పాటిల్ సూచించారు. మండల పరిధికోడిపుంజులవాగులో ఏర్పాటు చేసిన నామినేషన్‌ల కేంద్రాన్ని ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, వార్డుస్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్‌డెస్క్ తప్పని సరిగా అందుబాటులో ఉంచాలన్నారు.అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిభంధనల మేరకు విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిమితిని లెక్కించటానికి తగిన ఏర్పాట్లను చేసుకోవాలన్నారు.పోటీ చేసే అభ్యర్థులు నూతన బ్యాంకు అకౌంటు ద్వారానే ఎన్నికల లావాదేవీలను చేయాలని, కావునా అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్‌ను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి సిపిఎంలో పలు కుటుంబాల చేరిక



ప్రజాపక్షం/కూసుమంచి: మండలంలోని ముత్యాలగూడెం గ్రామంలో పేరెల్లి శ్రీనివాసరావు నేతృత్వంలో కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసి ఆదివారం మండల పార్టీ కార్యదర్శి తోటకూరి రాజు సమక్షంలో సిపిఎం తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీలో తన తాతల తండ్రుల నుండి ఉంటున్న పేరెల్లి శ్రీనివాసరావు, పేరెల్లి వెంకటరమణ, తాళ్లపల్లి మనోజ్ కుమార్, పేరెల్లి మహేష్‌తో పాటు పలు కుటుంబాలకు చెందిన కాంగ్రెస్ వారు సిపిఎం పార్టీలో చేరారు. ఈసందర్భంగా పేరెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకొని ఎంతో సేవలు చేసి తమ తాత తండ్రుల నుండి కాంగ్రెస్ పార్టీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న వారిని పార్టీ నాయకత్వం గుర్తించకుండా ఇంకా పదవుల పంపకాలు గుర్తింపు ఇచ్చిన వారికే ఇస్తూ కష్టపడే కార్యకర్తలను విస్మరిస్తున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై విరక్తి చెంది ఆదివారం సిపిఎం పార్టీలో చేరినట్లు తెలిపారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించడం వల్లనే ప్రజలు విసుగు చెంది సిపిఎం పార్టీ నాయకత్వంలో ముత్యాలగూడెం గ్రామంలో సిపిఎంలో చేరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు శనమంతరావు, చిట్టూరి వెంకన్న, కృష్ణయ్య, బదేటి శ్రీను ఉన్నారు.

## తొలి రోజు నామినేషన్

### మూడు సర్పంచ్, నాలుగు వార్డులకు

ప్రజాపక్షం/నేలకొండపల్లి : స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రెండో విడత ఎన్నికలకు సంబంధించిన నామినేషన్లను ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. మండలంలోని 32 గ్రామ పంచాయతీలకు, 300 వార్డులకు గాను నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించారు. మొత్తం 10 నామినేషన్ కేంద్రాలలో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేశారు. తొలి రోజు ఆరెగూడెం1, మంగ్రాజుపల్లి1, కొంగ 1 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ స్థానాలకు నామినేషన్లను వేశారు. అదే విధంగా కొంగర పంచాయతీ లో నాలుగు వార్డులకు నామినేషన్లు వేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు.నామినేషన్ల ప్రక్రియను ఎంపీడీఓ యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సిహెచ్‌శివ పరిశీలించారు.

## వైరా మండలంలో 28 వార్డులు ఏకగ్రీవం

ప్రజాపక్షం/వైరా: వైరా మండలంలో 28 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. లక్ష్మీ పురంలో 6వ వార్డు, కొష్టాలలో 6, నారపనేనిపల్లిలో 1,2,4,5,8, గోవిందాపురంలో 1,5,6,7,8, లింగన్నపాలెంలో 2,4,5,6, పినపాకలో 1 నుంచి 5 వార్డులు, పుణ్యపురంలో 8 వార్డులు మొత్తం 28 వార్డులు ఏకగ్రీవమైనట్లు అధికారులు స్పష్టం చేశారు.

## మొదటిరోజు 8 నామినేషన్లు దాఖలు

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఖమ్మంరూరల్ మండలంలో రెండవదశపంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటిరోజు సర్పంచ్‌కు 8, వార్డులకు 3నామినేషన్లు దాఖలయ్యాయి. సర్పంచ్‌లకు గాను గూడూరుపాడు 2, పోలేపల్లి, గోళ్లపాడు, మంగళగూడెం, పోలిశెట్టిగూడెం, తల్లంపాడు, పొన్నెకల్లులో ఒక్కొక్కటి, వార్డులకు మంగళగూడెం 2, తనగంపాడు 1 చొప్పున వేశారు. సంబంధిత పత్రాలను ఏర్పాటు చేసిన క్లస్టర్లలో ఎన్నికల అధికారులకు అందజేశారు.

## ఎన్నికల నామినేషన్, స్క్రూట్నీ ప్రక్రియల పరిశీలన



ప్రజాపక్షం/బూర్గంపాడు: బూర్గంపాడు మండలంలోని గ్రామ పంచాయితీల ఎన్నికల సందర్భంగా నామినేషన్, స్క్రూటినీ ప్రక్రియ పారదర్శక నిర్వహణను సమీక్షించేందుకు ఎలక్షన్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ లావణ్య ఆదివారం మండలంలో పర్యటించారు. ఆదివారం మండలంలోని మోరంపల్లిబంజర్, బూర్గంపాడు, నాగినేని ప్రోలురెడ్డిపాలెం గ్రామ పంచాయితీలలో నిర్వహించిన స్క్రూటీనీ ప్రక్రియను పరిశీలించి, ఎన్నికల సంబంధిత నిబంధనలు, షెడ్యూల్ ప్రకారం నిధుల ఖచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవోజమలారెడ్డి, ఎంపీవో సునీల్ కుమార్, ఎన్నికల బృందసభ్యులు పాల్గొన్నారు.

# ఈత మిత్రుల గెట్ టూ గెదర్



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : మున్నేరు ఈత మిత్రుల గెట్ టూ గెదర్ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఖమ్మంలోని బృందవనం గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో ఈత మిత్రుల గెట్ టూ గెదర్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఈత మిత్రుల అసోసియేషన్ బాధ్యులు కోదాటి గిరి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని అందరూ ఈత కొట్టాలని , మున్నేరులో ప్రతి రోజు ఈతకొట్టే మిత్రులు 200 మంది కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా ఒకే చోట చేరి ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సరదాగా గడిపారు. ప్రతి ఏడాది వేసవిలో మున్నేరులో పురుషులు, మహిళలకు, బాల, బాలికలకు తమ మున్నేరు ఈత మిత్రుల అసోసియేషన్ తరుపున ఉచితంగా ఈత నేర్పిస్తూ నీటి ప్రమాదాల నుండి రక్షణ పొందడానికి వారికి తగిన జాగ్రత్తలు చెబుతామన్నారు. పదవి విరమణ పొందిన డిపిఆర్‌వో రమేష్ టీచర్లు, ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్విమ్మర్లు బుజ్జి, బోజడ్ల ప్రభాకర్, కనకం జనార్ధన్, మందపల్లి లక్ష్మణ్, ఆర్గానిక్ రాంరెడ్డి, కళ్యాణం కృష్ణయ్య, తూము శ్రీనివాసరావు, శోభన్, సూదగాని సురేందర్, కమర్తపు గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.


## ఎస్సి బాలకల వసతి గృహంలో దుప్పట్ల పంపిణీ



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం ఆనంద నిలయంలో నూకారపు సాయి తేజ్ చౌదరి మొదటి వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివారం ఖమ్మంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం ఆనంద నిలయంలో నూకారపు సాయితేజ్ జ్ఞాపకార్థం సాయి తేజ్ తల్లిదండ్రులు నూకారపు కోటేశ్వరరావు వాణి చేతుల మీదుగా విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి మనోజ్ కుమార్, కె. నాగమణి, సాహితి, హెచ్‌డబ్ల్యూవో జి. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై మంత్రి తుమ్మల ప్రయాణం

### -పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వాహనంలో ప్రయాణించారు. ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్మాణంలో ఉన్న ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారిపై కొదుమూరు నుంచి సత్తుపల్లి వరకు వాహనంలో ప్రయాణించి పనులు పర్యవేక్షించారు. నూతన సంవత్సరంలో జాతీయ రహదారిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం వద్ద మున్నేరు, రైల్వే లైన్‌పై బ్రిడ్జి నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలిపారు.

## సింగరేణి పంచాయితీ బిఆర్ఎస్ అభ్యర్థిగా గౌసిద్దీన్



ప్రజాపక్షం/కారేపల్లి: సింగరేణి గ్రామ పంచాయితీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు గంగరబోయిన సత్యనారాయణ(సత్యం) అధ్యక్షతన సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో అందరి అభిప్రాయాలను సేకరించి బిఆర్ఎస్ పార్టీ సింగరేణి గ్రామ పంచాయితీ అభ్యర్థిగా షేక్ గౌసిద్దీన్‌ని పార్టీ ఇన్‌చార్జ్ దొంకెన రవి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గ్రామ శాఖ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు బట్టు సుజాత, మాజీ ఉపసర్పంచ్ మణికొండ నాగేశ్వరరావు, మాజీ వార్డు సభ్యులు తొగర రమేష్, భోగిళ్ళ వెంకటేశ్వర్లు, సోమదుల నాగరాజు, ఖలియుల్లా ఖాన్, పాలిక వీరస్వామి, పేర్ని వెంకటేశ్వర్లు, తురక సాంబ, రవి, తలారి అనిల్, చింతల సంపత్, జడల కళ్యాణ్, పోతుల రాములు, దామెర్ల నాగరాజు, కాకటి సాయి, ఉడతల సంపత్, తెలంగాణ ఉద్యమకారుడు చందు నాయక్, నందనురి సురేష్, పిట్టల నాగరాజు, పిల్లి వెంకటేశ్వర్లు, బానోత్ బిక్షపతి, కొనగల శ్రీకాంత్, చింతల కృష్ణ, గంగరబోయిన మురళీ(సిద్దు), తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ



ప్రజాపక్షం/కూసుమంచి: రెండో విడత నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఆదివారం కూసుమంచి మండలంలో ప్రారంభమైన గ్రామ సర్పంచ్ వార్డు నెంబర్ల నామినేషన్ ప్రక్రియ క్రమంగా ప్రారంభమైంది. మొత్తంగా గ్రామ సర్పంచ్ నామినేషన్లకు అభ్యర్థులు నాలుగురు మాత్రమే దరఖాస్తులు చేసుకోగా వార్డు సభ్యులకు రెండు నామినేషన్లు వచ్చాయి. వీటిలో సర్పంచ్ నామినేషన్లలో మల్లేపల్లి గైగోలపల్లి పాలేరు జీళ్ళ చెరువు గ్రామాలకు నాలుగు సర్పంచ్ నామినేషన్లు దరఖాస్తుల వార్డు సభ్యులకు కూసుమంచి పాలేరులలో రెండు మాత్రమే వార్డు సభ్యులుకు నామినేషన్ వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## 199 కిలోల గంజాయి స్వాధీనం



ప్రజాపక్షం/ఇల్లందు: టేకులపల్లి మండలంలోని సాయన్నపేట క్రాస్ రోడ్డు సమీపంలో మూల మలుపు వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా శనివారం సాయంత్రం 4:13 గంటల సమయంలో 199.673కేజీల గంజాయి ని, 100 ప్యాకెట్లు ద్వారా కారు డిక్కీలో, మధ్య సీట్లో తరలిస్తుండగా పట్టుకున్నారు. ఆదివారం ఇల్లందు పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి డిఎస్‌పి చంద్రభాను వివరాలను వెల్లడించారు. దీని విలువ సుమారు కోటి రూపాయలు ఉంటుందని తెలిపారు. గంజాయిని కొనుగోలు చేసి ఆంధ్ర, ఒడిస్సా బార్డర్ నుండి రాజస్థాన్‌కు తరలిస్తుండగా శనివారం టేకులపల్లి పోలీసులు సాయన్నపేట క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేస్తుంగా మారుతి కార్‌లో(ఏపి 31డిఏ 4554) కార్ డిక్కీలో, మధ్య సీట్లో ఒడిస్సా నుండి రాజస్థాన్ తరలిస్తున్న లాల్‌సింగ్ చౌహాన్‌ని పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని తెలిపారు. లాల్‌సింగ్ చౌహాన్‌పై ఇది వరకు మూడు కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ ఆలకుంట రాజేందర్, బోడ్ ఎస్ఐ పి శ్రీనివాస్‌రెడ్డి, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగికి సన్మానం



ప్రజాపక్షం/ఇల్లందు: ఇల్లందు సింగరేణి సిహెచ్‌పి నందు జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పదవి విరమణ పొందుతున్న హేమంత్‌కుమార్‌ను కార్మికులు, అధికారులు ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సన్మాన సభకు ముఖ్యఅతిథిగా ఎఈఈఅండ్‌ఏ గంగాధర్ హేమంత్‌కు పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో హేమంత్ 1989లో విధుల్లో చేరి 36 సంవత్సరాల సర్వీస్ ఒక అంకితభావంతో పని చేసారని సర్వీస్ పూర్తి చేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఎల్ మణి రవీంద్రర్, ఫిట్ కార్యదర్శి నూనె శ్రీనివాస్, ప్రాతినిధ్యం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్డీ మహబూబ్, దాట్ల శ్రీకాంత్, బట్టు రవి, ముకేష్ పాసి, జర్పుల నరేష్, కొంటు వీరస్వామి, ప్రవీణ్ కుమార్, మేఘరాజ్, మందాల సమ్మయ్య, విజయ్ శ్రీనివాస్, హేమంత్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.